RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

## తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 59 పేజీలు - 04 వెల - 04/- గురువారం 5 డిసెంబర్ 2024

# భూమాఫియా బాధితులకు న్యాయం చేస్తాం...!

**మాఫియా లాక్కున్న ఆస్తుల్ని సీజ్ చేసే చట్టం ఉందేమో చూస్తాం**

**బెదిరించి ఆస్తులు రాయించుకోవడం, వాటాలు తీసుకోవడం దేశ చరిత్రలో లేదు**

**జగన్ జమానాలో జరిగిన విద్యుత్తు ఒప్పందాల్ని అధ్యయనం చేస్తున్నాం**


**విలేకర్లతో సీఎం చంద్రబాబు**

అమరావతి డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : అధికారాన్ని అడ్డుపె ట్టుకొని వైకాపా పాలకులు, వారి అండతో కొందరు గన్ను పెట్టి బెదిరించి ఆస్తులు రాయిం చుకున్నారని, వాటాలు లాక్కున్నారని, పెద్ద ఎత్తున భూదందాలు చేశారని.. ఇలాంటివి దేశ చరిత్రలోనే ఎప్పుడూ జరగలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తన సుదీర్ఘ రాజ కీయ జీవితంలోనూ ఎప్పుడూ 'చూడలేద న్నారు. భూ మాఫి యాను అరికడతాము. ఆస్తులు కోల్పోయిన బాధి తులకు న్యాయం చేస్తా మని హామీ ఇచ్చారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన కాసేపు విలేకర్లతో ముచ్చటించారు. మహారాష్ట్రలో దావూద్ ఇబ్రహీంలాంటి ముఠాలు ప్రజల్ని బెదిరించి, భయపెట్టిఆస్తులు రాయించుకుంటే వాటిని సీజ్ చేసేచట్టం అమల్లో ఉందని.. మనకూ అలాంటిచట్టం తెస్తే బాగుంటుందని విలేకరులు చెప్పగా. ..అలాంటి చట్టం ఉంటే దానికి సంబంధించిన సమాచారాన్ని తెప్పించుకుంటామని సీఎం అన్నారు. 'ఇప్పటికే భూ అక్రమణల చట్టం తీసుకొచ్చాం. ఈ చట్టం పనితీరు, కాకినాడ. కోర్టు, సెజ్లో బలవం తంగా వాటాలు రాయిం చుకొన్న వ్యవహారం దీని పరిధిలోకి వస్తుందో, లేదో పరిశీలిస్తున్నాం. ౦



మిగతా 2లో

# ఏపి, తెలంగాణ లో భూ ప్రకంపనలు



## రిక్టర్ స్కేల్ పై 5.3 గా తీవ్రత నమోదు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలను భూ ప్రకంపనలు వణికించాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి 7.28వరకు పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు తెలంగాణ లోని ములుగు కేంద్రంగా రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. ములుగు జిల్లాలో మేడారం, మారేడుపాక, బోర్ల గూడెం మధ్య ఉన్న ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూమిలోపల 40 కి.మీ లోతున భూ కంపం వచ్చినట్లు గుర్తించారు.

మిగతా 2లో



## గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

2లో

# ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చింది

● ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదు: జగన్

● సూపర్ సిక్స్ లేదు.. సెవెన్ లేదని జగన్ ఎద్దేవా

● రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని విమర్శ

అమరావతి డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల



వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

# పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం



2లో

# అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం..



● అదానీతో ఒప్పందాన్ని సీఎం రద్దు చేయాలి

● వైఫల్యాన్ని ప్రశ్నిస్తే .. పర్సనల్ ఎలా అవుతుంది

● బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు

● విజయవాడలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిల

విజయవాడ) :

అదానీ ముడుపుల వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై రేపు ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ%ౌ% అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు అయిందని%ౌ% మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. మిగతాది 2లో...

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వేగవంతం

న్యాయశాఖ కార్యదర్శితో మంత్రి ఫరూక్ సమీక్ష



అమరావతి డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి :

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మిగతాది 2లో...

# వీడిన సస్పెన్స్

## మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

ముంబై, డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : గత 11 రోజులుగా నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడింది. మహారాష్ట్ర నూతన సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మహాయుతి కూటమి నేతలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలవనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గవర్నర్‌ను కలిసి తమ అభ్యర్థనను వినిపించనున్నారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంపై గవర్నర్‌కు వివరించనున్నారు. బుధవారం ఉదయం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో.. సీఎంగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా.. ఏకగ్రీవంగా ఆమోదించారు. రేపు (డిసెంబర్ 5న) ముంబై ఆజాద్ మైదాన్‌లో ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. మిగతాది 2లో...



# ఎపి, తెలంగాణ లో భూ ప్రకంపనలు

(మొదటి పేజీ తరువాయి)
చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఇళ్లంతా కదిలిపోతున్నట్టు అనిపిండచంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు స్థానికులు తెలిపారు. కళ్లు తిరుగుతున్నట్లు అనిపించడం, ఇళ్లలో సామాన్లు పడిపోవడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కూడా భూ ప్రకంపనలు వచ్చిన వార్తలు వెలువడ్డాయి.

ఖమ్మం-ఏలూరు జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో ఈ భూ ప్రకంపనలు అధికంగా కనిపించాయి. ఖమ్మం జిల్లా చర్ల, మణుగూరు ప్రాంతాల్లో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. హైదరాబాద్‌లో కూడా పలు ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కనిపించాయి. ఉదయం ఇళ్లలో ఉన్న ఉన్నవారు వీటిని గుర్తించగలిగినట్టు తెలుస్తోంది. బుధవారం ఉదయం వచ్చిన భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. తెలంగాణలో హైదరాబాద్, హనుమకొండ, వరంగల్, కొత్తగూడెం, ఖమ్మలోని చర్ల, మణుగూరు సహా పలు ప్రాంతాల్లో పలు చోట్ల భూమి స్వల్పంగా కంపించింది. ఏపీలో జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది. తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాలు భూకంపాలు సంభవించే జోన్‌లో ఉన్నాయి. నదీ తీర ప్రాంతాలు, బొగ్గు గనులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో తరచూ భూ ప్రకంపనలు నమోదవుతుంటాయి. భూమి పొరల్లో జరిగే సర్దుబాట్ల వల్ల కూడా అప్పుడప్పుడు ప్రకంపనలు నమోదవుతుంటాయి. బుధవారం సాధారణం కంటే ఎక్కువగా ఈ ప్రకంపనలు నమోదు కావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఎన్టీఆర్ జిల్లాలో..తెలుగు రాష్ట్రాల్లో భూకంపం ప్రకంపనలు సృష్టించింది. విజయవాడలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. జగ్గయ్యపేట పరిసర గ్రామాల్లో సైతం భూమి కంపించింది. విజయవాడలో కూడా కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. దీంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి ప్రజలు ప్రాణ భయంతో బయటకు పరుగులు పెట్టారు.

భద్రాద్రి కొత్తగూడెంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోనూ మూడు సెకన్లపాటు భూమి కంపించింది. బుధవారం ఉదయం 7:27 గంటలకు ఒక్కసారిగా భూకంపం రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అలాగే మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ఐదు సెకన్లపాటు భూమి కంపించింది. ఉదయం 7:28 నిమిషాలకు భూ ప్రకంపనలు వచ్చాయి..మహబూబాబాద్ జిల్లా గంగారంలో భూమి తీవ్రంగా కంపించింది. భూకంపం దెబ్బకు కుర్చీలో కూర్చున ప్రజలు సైతం కిందపడిపోయారు. దీంతో అంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కరీంనగర్ విద్యానగర్‌లోనూ భూమి కంపించింది. నిలబడిన వారు సైతం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్టు స్థానికులు చెబుతున్నారు.

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, సుల్తానాబాద్, కరీంనగర్, హుజురాబాద్‌లో సైతం స్వల్పంగా భూకంపం వచ్చింది. పెద్దపల్లి జిల్లాలో%ౕ%పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. హనుమకొండ హంటర్ రోడ్ లోని దీన్ దయాల్ నగర్, విద్యుత్ నగర్ లోని స్థానిక ప్రజలు భయంతో ఇంటి నుంచి బయటకు పరుగులు తీసారు. వంట గదిలోని గిన్నెలు కింద పడ్డాయి

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)
కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత



ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మానంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

# అదానీ ముడుపులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం.. షర్మిల

(మొదటి పేజీ తరువాయి)
సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని%ౕ%ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు. "రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## వీళ్లిద్దరికీ తేడా ఏంటీ ?

అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారం పక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే%ౕ%ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశారు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే%ౕ% అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు.వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. బొత్స నన్ను గుర్తించాల్సిన అవసరం లేదు, పచ్చ కామెర్లు కమ్మినోడికి లోకం అంతా పచ్చగా ఉంటుంది, బొత్స తీరు కూడా ఇలానే ఉంది, నాతో వాళ్లకు పర్సనల్ ఇష్యూ లు ఉన్నాయని అనేది వాళ్ళ భావన, అందుకే నేను మాట్లాడేది కూడా పర్సనల్ అనుకుంటున్నారు, "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు. మీరు మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు. రుషికొండను లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించాను. 1750 కోట్ల ముడుపులు గురించి అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది. గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా?"దీనికి వైసీపీ నేతల సమాధానం చెప్పాలి. సెకీ ఒప్పందాల పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని, ప్రభుత్వం, నేతల వైఫల్యాలను ఎత్తి చూపడం తన విధి అని, ఇది కూడా పర్సనల్ అని అంటే%ౕ% ఎలా ? అని షర్మిల వ్యాఖ్యానించారు.

# నిజాయితీగా మాటకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తోంది: మంత్రి నాదెండ్ల మనోహర్

**%ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు చెల్లించినట్లు వెల్లడి**

**గత ప్రభుత్వం ఖజానాపై రూ.11 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపిందన్న మంత్రి**

**రైతులు తమకు నచ్చిన మిల్లుకే ధాన్యం అమ్ముకునే అవకాశం కల్పించామని వెల్లడి**

అమరావతి డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : సమర్ధవంతంగా, నిజాయితీగా మాటకు కట్టుబడి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం అవనిగడ్డలో రెవెన్యూ సమావేశ మందిరంలో నియోజవర్గస్థాయి ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికే తొమ్మిది లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.2,283 కోట్లు నగదు చెల్లించినట్లు చెప్పారు. ఇందులో రూ.2,067 కోట్ల సొమ్మును ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లోనే చెల్లించినట్లు తెలిపారు.తుపాను నేపథ్యంలో 40 రోజులపాటు జరగాల్సిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ కేవలం మూడు రోజుల్లో హడావిడిగా జరుగుతున్న నేపథ్యంలో ఎదురైన సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాపై రూ.11 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపి వెళ్లిందన్నారు. రైతులకు రూ.1,674 కోట్ల బకాయిలు మిగిల్చి వెళ్లినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే రైతుల ధాన్యం బకాయిలు పూర్తిగా చెల్లించామన్నారు.

రైతులు తమకు నచ్చిన మిల్లుకే ధాన్యం అమ్ముకునే అవకాశం కల్పించటంతో పాటు జీపీఎస్ నిబంధన కూడా తొలగించామన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో కొందరు మిల్లర్లు దళారులు కలసి ధర తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపడతామన్నారు. రైతులకు ఇబ్బంది కలిగించే మిల్లర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

తాను పర్యటిస్తున్న ప్రాంతాల్లో 25 శాతం తేమ ఉన్నా తక్షణమే ధాన్యం కొనేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రయ్యర్ల సౌకర్యం ఉన్న మిల్లులకు క్వింటాకు తొమ్మిది రూపాయలు ఎఫ్.సీ.ఐ ద్వారా నిధులు అందిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సాప్ సేవలు వినియోగించుకుని 73373 59375 నెంబరుకు రైతు హాయ్ అని పోస్ట్ చేస్తే అధికారులే రైతు వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేసే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు.

రైతులు పండించిన 1262 రకం ధాన్యం మొత్తం మిల్లర్లు కొనాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ప్రతిరోజు తప్పనిసరిగా 5 నుంచి 6 గంటలు క్షేత్రస్థాయిలో తిరిగి రైతులకు సహకరించాలని ఆదేశించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పాలన ఐదేళ్లలో వ్యవసాయ, ఇరిగేషన్, డ్రైనేజీ రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. ధాన్యం సొమ్ము కూడా గత ప్రభుత్వం సకాలంలో ఇవ్వలేదన్నారు. ఇప్పటికే అవనిగడ్డ నియోజకవర్గంలో 12,272 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 1,441 మంది రైతులకు రూ.25 కోట్ల 89 లక్షల సొమ్ము చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

# ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు. నాలుగు నెలలుగా 104, 108 ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కరెంటు ఛార్జీలను బాదే పనులు మొదలయ్యాయని విమర్శించారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న రేటు కంటే డబుల్ రేట్ కి ఇసుక అమ్ముతున్నారని అన్నారు. మద్యం షాపులను చంద్రబాబు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఒక్కో బెల్టు షాపుకు రూ. 2 నుంచి 3 లక్షలకు వేలం పాట పెడుతున్నారని చెప్పారు. ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని... జిల్లాల అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

# పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా

## సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం


శ్రీహరికోట, డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది. నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

# గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# భూమాఫియా బాధితులకు న్యాయం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



. ప్రభుత్వం పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు పెట్టాలు ఇవి పూర్తయ్యేలోపు క్షిత స్థాయ్ని పరిస్థితులు, సమస్యలు పూర్తిగా తెలుస్తాయి వీటి ద్వారా సమస్య పరిష్కరిస్తాం అని బాబు ఒప్పుగాలతో రాష్ట్రంపై వారు పడుతోంది విలేలే రులు ప్రస్తావించగా.. 'ఒకసారి ఒప్పందం జరుగా ఇప్పుడు వాటిని ఉల్లంఘిస్తే మబ్బులు రూ. అధ్యయనం చెస్తాం' అని చెప్పారు.శాఖల హద్దులు.. పనితీరును సర్వనాశనం చేశాడు. గత ప్రభుత్వంలో ఎన్నో విదాలుగా అవినీతి అరితీయను నాశనం చేశారు. ఏ సమస్య ఏ శాఖ పరిధిలోని వన్మిందో తెలియకుండా చేశారు. ఆర్థిక ఇబ్బందులుసరిచేయాఱుటి సమయం పడుతుంది. గ్రీనెసగోళ జరుగుతున్న ఆ పరిశీలించి, తన త్సాలకు ప్రభుత్వ ఖన్సుతో లారీలు పెట్టి ప్రారంభించాం. పిర్యాదు చేయవచ్చు. గోనెసంచుల సమస్యల్లి పరిశీ చేప్పటికే ఆవకారున్ని ఆవేశంచామన్నారు.కాగితాలు తీసుకోవడం కాదు.. ప్రతి తీసుకొని ప్రాధాన్య క్రమంలో వనిస్తా కొన్ని అసాధ్యమైన దీని గురించే 'చేస్తున్నాం' అని చంద్రబాబు చెప్పారు..315 ధాన్యం బస్తాలు లోడ్ చేసి.. 290 కొన్నట్లు చూపిస్తున్నారు.అధికారం అండతో గన్ను పెట్టి ఆస్తులు రాయించుకోవడం జగన్ కు మాత్రమే చెల్లిందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నడూ కనీవిని ఎరుగని విధంగా వ్యాపారాల్లో వాటాలు తీసుకున్న ఘటనలు దేశ చరిత్రలోనే లేవని అన్నారు.. అయితే జగన్ పాలనలో దీనిని తిరగరాశారని ఆరోపించారు.. అమరావతి లోని ఎన్టీఆర్ భవన్లో నేడు ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, ఇటువంటి నేరాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాల్సి ఉందని అన్నారు."కొత్త తరహా నేరాల పట్ల చర్యలపై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోంది. వ్యాపారాల్లో వాటాలు లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నాం. ముంబయిలో మాపియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ఉంది. ఆ విషయంపై సమాచారం తెప్పించుకుంటాం" అని చెప్పారు. అలాగే అమరావతితో తాను స్థిర నివాసం ఏర్పరుచుకుంటునట్లు వెల్లడించారు.. ఇంటి నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేశామని ,త్వరలోనే శంఖుస్థాపన చేస్తామని చెప్పారు..

## అండర్ పాస్ రోడ్లకు సహకరించాలని
# కేంద్ర మంత్రి ని కోరిన ఎంపీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 4: నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం లో కొన్ని గ్రామాలకు వెళ్లేందుకు కేవలం రోడ్డు దాటడానికి 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తుందని, హైవేలకు సంబంధించి అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఢిల్లీలో కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారీని ఎంపీ శబరి ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించగలర ఆమె కోరారు. నంద్యాల జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణం పనుల పురోగతి, భూసేకరణ, రైతుల నష్టపరిహారం సమస్యలు కూడా కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గట్కారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.ం

## మద్యం సేవించి వాహనం నడిపితే
# జైలు శిక్ష తప్పదు.

**-మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 15 రోజులు జైలు శిక్ష.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 04: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ వద్ద నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయెల్ గారు వారి సిబ్బందిచే డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేయచుండగా మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టు పడిన వ్యక్తిని విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి, గౌరవ నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్.రామభూపాల్ రెడ్డి ముందు హాజరుపరచగా గౌరవ జడ్జి ముద్దాయి లకు 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తి వివరాలు

1).పామన్న నరసింహులు, వయస్సు 35 సంవత్సరాలు, తండ్రి బాలుగ్రం వెంకటాచలం కాలనీ, నంద్యాల టౌన్ 15 రోజులు జైలు శిక్ష విధించడమైనది. ఈ సందర్భంగా నంద్యాల రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించే అవకాశం ఉంది. కావున మీరు ప్రమాదంలో పడటమేకాకుండా ఇతరులను కూడా ప్రమాదంలో పడవేసే అవకాశం ఉంటుంది. కావున మద్యం సేవించి వాహనం నడపరాదని విజ్ఞప్తి చేశారు.

## ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుక
# మహిళలకు ఉచిత బస్సు?




అమరావతి డిసెంబర్ 4ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మరో భారీ శుభవార్త చెప్పనున్నారు. సంక్రాంతి కానుకగా మరో సంచలన పథకాన్ని అమలు చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతి సారీ సంక్రాంతి వచ్చిందంటే చాలు రాష్ట్ర ప్రజలకు ఏదో ఒక రూపంలో కానుకలు అందించేవారు. అయితే ఈ సారి భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన కూటమి మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతికి ఎటువంటి కానుకలు ఇవ్వనుందో అని ప్రజలలో లోనూ ఆసక్తి నెలకొంది.కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రజలు కూటమి మేనిఫెస్టోలో ఉన్న వాటిని ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశారు.ఈ తరుణంలో వచ్చే సంక్రాంతికి ఏ పథకాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ అమలు చేయబోతోందోనని ప్రజలు వేయి కళ్లతో చూస్తున్నారు. అయితే గతంలో కూటమి సర్కార్ ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం దీనికి సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ పథకాన్ని సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో అమలు చేస్తే మహిళలకు మేలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ పథకాన్ని సంక్రాంతి నుంచి ప్రారంభించే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.మరోవైపు ఈ పథకానికి సం బంధించి ప్రభుత్వం ఇప్పటికే పక్క రాష్టాలైన్ర కర్ణాటక, తెలంగాణలో ప్రత్యేక బృందాల ద్వారా అధ్యయనం చేసి డీటెయిల్డ్ రిపోర్ట్ తయారు చేసినట్లు తెలుస్తోంది. ఈ పథకాన్ని అమలు చేయడా నికి కావాల్సిన విధివిధానాలు, ఏ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి, ఆర్టీసీపై పడే భారం, రాష్ట్ర ఖజానాపై పడే భారాలపై అధికారులు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం.రాష్ట్రంలోని పలువురు మంత్రులు ఇదివరకే ఈ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. త్వరలోనే ఈ పథకానికి కావాల్సిన, అవసరమైన నిధులు, కేటాయిం చాల్సిన బస్సులు వంటి వాటిపై ఆర్టీసీ అధికారులతో ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంది. అయితే సంక్రాంతికి కూటమి సర్కార్.. ఉచిత బస్సు పథకం మే కాకుండా తల్లికి వందనం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1,500 ఆర్థిక సాయం పథకాల్లో ఏదో ఒకదానిని అమలు చేసే అవకాశం ఉంది. ఈ పథకాల అమలుపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. వీలైనంత త్వరగా ప్రభుత్వం వీటిని అమలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే ఈ పథకాలు అమలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు భారీ లబ్ది చేకూరనుంది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో
# పొలం పిలుస్తోంది కార్యక్రమం





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ డిసెంబర్ 04: నంద్యాల మండలం లోని పులిమద్ది మరియు భీమవరం గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి ఇ. ప్రసాద రావు ఆధ్వర్యములో పొలంపిలుస్తోంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులిమద్ది మరియు భీమవరం గ్రామాల నందు వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా ప్రస్తుతం అమలు పరుస్తున్న పథకాలు గురించి వివరించడం జరిగింది. ప్రస్తుతం సాగులో ఉన్న మినుము పంట లో పొగాకు లద్దే పురుగు మరియు పల్లాకు తెగులు గమనించడం జరిగింది. పొగాకు లద్దె పురుగు నివారణకు ఇమా మెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని అలాగే పల్లాకు తెగులు నివారణకు వైరస్ వ్యాప్తి చెందకుండా తెల్లదోమ ను నివారించుకోవాలని అందుకు గాను పొలంలో పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలని , పురుగు ఉదృతి అధికమైనచో అసిటామి ప్రైడ్ 0.2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని సూచించారు. ప్రస్తుతం రబీలో సాగైన జొన్న పంటను కాండం తొలిచే పురుగు మరియు కత్తెర పురుగు ఆశించడం జరిగింది అని వీటి నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఇందుకు గాను ఎకరాకు 6-8 లింగార్షక బట్టలు, పంటలో అక్కడక్కడ పక్షి స్థావరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.పురుగు ఉదృతి అధికంగా ఉన్నచో కార్బో ఫ్యురాన్ 8-10 కేజీ ల మొక్క సుదులలో వేసుకోవాలని లేదా ఐమా మెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రబీ పంట కాలం లో పంటల భీమా పథకం అమలు చేయడం జరుగుతుంది , ప్రస్తుతం రబీ 2024-25 కాను శనగ గ్రామ యూనిట్ గా, వరి, జొన్న, మినుము మండలం యూనిట్ గా , వేరు శనగ, ఉల్లి జిల్లా యూనిట్ గా పంటల భీమా పథకం లో చేర్చారని తెల్పారు. శనగ పంట రైతూ వాటా ఏకరానికి రూ 84/-, వరి కి రూ 126/-, జొన్న - రూ 59/-, మినుము - రూ 48/- రైతులు తమ వాటా ప్రీమియం అమౌంట్ కట్టుకోవడానికి వరి పంట డిసెంబర్ 31 లోపు, మిగతా పంటలకు డిసెంబర్ -15 ,లోపు నిర్ణయించడం జరిగిందనీ,తదుపరి వివరాలకు రైతు సేవ కేంద్ర సిబ్బంది నీ సంప్రదించాలి అని తెలపడమైనది.ఈకార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది సురేష్ రెడ్డి, మరియు కావ్య గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు.

**-భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సులు. ,-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04: గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈనెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం సీసీఎల్ఏ కార్యాలయం నుండి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా రెవెన్యూ సదస్సులపై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూవివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఈనెల 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి జనవరి 8వ తారీకు వరకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. ఈ మేరకు సెక్షన్ 22%ా% భూ ఆక్రమణలు, ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి బాధిత రైతులు రెవెన్యూ సదస్సులలో పాల్గొని అర్జీలు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మండలంలో జిల్లాస్థాయి అధికారి నోడల్ ఆఫీసర్లుగా రెవెన్యూ సదస్సులలో పాల్గొంటారన్నారు. జిల్లా కలెక్టర్, జెసిలు ప్రతి నియోజకవర్గంలో జరిగే రెవెన్యూ సదస్సులకు హాజరవుతామన్నారు. రెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్ సమన్వయకర్తగా ఉంటారని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెస్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడంతో పాటు స్వీకరించిన అర్జీలను 45 రోజులో పూర్తి స్థాయిలో విచారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పరిష్కరించిన ప్రతి భూ సమస్యకు ఉత్తర్వులు కూడా మంజూరు చేస్తామన్నారు. స్వీకరించిన అర్జీలను ఆన్లైన్ మాడ్యూల్లో నమోదు చేస్తామన్నారు. ఏదేని గ్రామంలో రీ సర్వే నిర్వహించినట్లయితే కొత్తగా తయారు చేసిన ఆర్ఓఆర్ ను చదివి వినిపించడంతో పాటు వాటిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామన్నారు. ప్రధానంగా హైకోర్టు కేసులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ ను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. గ్రామంలో సర్వే రాళ్లు, లోగోలు పేర్లు ఏవైనా ఉంటే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ వివాదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు రెవెన్యూ బృందాలు ప్రయత్నించాలన్నారు. సరిహద్దు వివాదాలు ఏవైనా ఉంటే మండల సర్వేయర్లను నియమించి భూమిని రీ సర్వే చేయించి పరిష్కరించాలన్నారు. స్వీకరించిన అర్జీల పరిష్కార స్థితిని రాష్ట్రస్థాయి నుండి ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు భూదందాలకు స్వస్తి పలికినట్లు అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాం-టాం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

## బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇచ్చి
# జిల్లా అభివృద్ధికి సహకరించండి

**-మానవతా దృక్పథంతో లబ్ధిదారులకు చేయూతనివ్వండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 04: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల రుణ మంజూరులో బ్యాంకర్లు నిరాసక్తత చూపుతున్నారని రాష్ట్రస్థాయి బ్యాంకులు కేటాయించిన లక్ష్యం మేరకు విరివిగా రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, ఎల్ డి ఎం రవీంద్ర కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమవర్ధక శాఖ అధికారి గోవిందు నాయక్, మత్స్యశాఖ జెడి రాఘవరెడ్డి, , ఏపీజీబీ రీజినల్ మేనేజర్ వెంకటరమణ, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో సిసిఆర్సి కార్డులు మంజూరు చేసిన కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు విఫలమయ్యారని...అన్నం పెట్టే రైతులను ఆదుకోవడానికి బ్యాంకర్లు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఆర్ఓఎఫ్ఆర్ భూములకు, సూక్ష్మసేద్య పరిశ్రమలకు, మహిళా సాధికారత ఉపాధికి, విద్యా రుణాలు, గృహ రుణాలు, చేనేత రుణాలు, తదితర ప్రాధాన్యత రంగాలకు కేటాయించిన ప్రతి లక్ష్యంలో 50 శాతం కూడా అధిగమించలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో సబ్ కమిటీలు ఏర్పాటు చేసుకొని కేటాయించిన లక్ష్యాన్ని సాధించే దిశలో బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. కేటాయించిన లక్ష్యాన్ని నిర్ణీత కాల పరిమితిలో ప్రగతి సాధిస్తే ప్రయోజనం ఉంటుందన్నారు. స్వయం సహాయక సంఘాల రుణాలు మినహా ఇతర ఏ ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్ల నుండి సహకారం లేదన్నారు. ప్రభుత్వం పరిశ్రమల యూనిట్ల స్థాపనకు పెద్ద ఎత్తున సర్వే నిర్వహిస్తుందని మానవతా దృక్పథంతో రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లు రుణాల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తూ ఎలాంటి సహకారం ఇవ్వడం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నూతనంగా ప్రవేశపెడుతున్న ఆయిల్ ఫామ్, ఫ్లోరికల్చర్, డ్రాగన్ ఫ్రూట్, నన్నారి సాగు చేసే రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడానికి 951 మంది రిజిస్టర్ చేయించుకున్నారని నియోజకవర్గానికి ఒక గ్రామం చొప్పున 5 గ్రామాలు ఎంపిక చేసామని సంబంధిత లబ్ధిదారులకు రుణాలు మంజూరుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. జిల్లాలో 800 మంది చేనేత కార్మికులు ఉన్నారని క్రెడిట్ గ్యారెంటీ పథకం కింద రుణాలు మంజూరు చేసి చేనేత రంగాన్ని ప్రోత్సహించాలన్నారు. మత్స్యకారులకు వల,పుట్టి పరికరాల కొనుగోలుకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు.

అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లించి ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబ సభ్యులకు రెండు లక్ష రూపాయల చొప్పున చెక్కును కలెక్టర్ అందజేశారు.

## నంద్యాల స్టేట్ బ్యాంక్ సమీపంలోని

# అందమైన రోడ్డు చూడతరమా.!

**-ఇది అభివృద్ధి కాదా చెప్పండి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 4:
పట్టణాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల రోడ్లే నయం అనిపిస్తున్నాయి.పట్టణంలో ప్రశ్నించేవారు కరువయ్యారు.చిన్న పాటి సమస్యలు కూడా కౌన్సిల్ లో ప్రశ్నించలేని కొందరు కౌన్సిలర్స్,అభివృద్ధి గురించి పట్టించుకోని నేతలు,లక్షలు పోసి పోస్టింగ్స్ తెచ్చుకున్నాం అంతా మా ఇష్టం అంటున్న అధికారులు,వెరసి నంద్యాల ప్రజల సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయి.అధికారులను ప్రశ్నించే నాయకులే నంద్యాలలో కరువయ్యారు.నంద్యాల ప్రజలు ఎవరికి తమ సమస్యలు చెప్పుకోవాలో తెలియని పరిస్థితి.వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి లేదు,కూటమి ప్రభుత్వం లో మరీ దారుణంగా అధికారులు ప్రవర్తిస్తున్నారు.పైసలు లేనిదే పనులు జరగడం లేదు.వివరాల్లోకి వెళితే స్టేట్ బ్యాంక్ కాలనీ నుంచి బాలాజీ కాంప్లెక్స్ కు వెళ్ళే అడ్డదారి లో రోడ్డు 70 శాతం పాడైపోయింది.కొన్నేళ్ల నుంచి ఈ ప్రాంతంలోని రోడ్డు,కాల్వల వేయాలని ఎన్నిసార్లు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొనిపోయినా పలితం లేదు.కనీసం కాల్వల్లో పూడికలు తీయాలని చెప్పినా శూన్యం.కనీసం పాడైపోయిన రోడ్డులో మరమట్టులైనా చేయాలని ప్రజలు కోరుతున్నారు.నంద్యాలలో 20 లక్షలతో పూడికలు టేసామని బిల్లులు తీసుకున్నవారు ఎక్కడ పూడికలు తీసారో అర్థం కానీ పరిస్థితి.అధికారులు జర మా ప్రాణాలు కాపాడండి.

## రేవనూరు పాఠశాల పూర్వపు హెచ్.ఎం చేసిన తప్పులపై విచారణ చేపట్టిన అధికారులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 04:
నంద్యాల జిల్లా, కోవెలకుంట్ల మండలం రేవనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు మరియు హిందీ టీచర్ కె. సతీష్ కుమార్ ను నిభందనలకు వ్యతిరేకంగా సస్పెండ్ చేసి, పాఠశాల రికార్డ్స్ మార్పిడి మరియు టాంపరింగ్ చేసి 05.11.2022 నుండి సస్పెన్షన్ అలవెన్స్ నిలిపివేసి ఇబ్బందులకు గురిచేసి, హెచ్.ఎం రామచంద్రా రెడ్డి తన రెడ్డి సామజిక వర్గానికి చెందిన ముడియం సుధాకర్ రెడ్డిని అక్రమంగా స్కూల్ లో చేర్చుకొని నెలసరి జీతాలు చెల్లించడంపై ఆధారాలతో ఆర్జేడీ కడప మరియు డిఈఓ కర్నూలు వారలకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఆర్జేడీ కడప మరియు డిఈఓ కర్నూలు వారలు స్పందించి విచారణాధికారులను నియమించగా, అసిస్టెంట్ డైరెక్టర్ చౌడేశ్వరి, సి.బెలగల్ ఎంఈఓ ఆదంభాష కర్నూలులో విచారణ చేపట్టారని కె. సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ తన ఫిర్యాదులో పొందుపరిచిన అంశాల ఆధారంగా విచారణాధికారులు పాఠశాల ఉపాధ్యాయ హాజరుపట్టీలు, జీతాలు బిల్లులు, పోస్టింగ్ ఆర్డర్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నియు పరిశీలించి వాటి ఆధారంగా అందరికీ ప్రశ్నావళి ఇచ్చి వాటికి సమాధానాలు వ్రాయాలని, తమ వద్ద ఆధారాలు ఉంటే జతచేయాలని అందరికీ అనగా రామచంద్రా రెడ్డి, సుందరయ్య, సోమశేఖర్, సతీష్ కుమార్ లకు సూచించినట్లు తెలిపారు.
ఈ విచారణలో భాగంగా రేవనూరు ఉన్నత పాఠశాల పూర్వపు హెచ్.ఎం రామచంద్రారెడ్డి, ప్రస్తుత హెచ్.ఎం సుందరయ్య, క్లర్క్ సోమశేఖర్ పిర్యాదు దారుడు కె. సతీష్ కుమార్ హాజరై అధికారులు వేసిన ప్రశ్నలకు తమ వ్రాతపూర్వక సమాధానాలు ఇచ్చినట్లు తెలిపారు.
విచారణాధికారులు మాట్లాడుతూ హిందీ టీచర్ సతీష్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు విచారణ చేపట్టడం జరిగిందని, అన్ని రికార్డులు పరిశీలించి విచారణ నివేదిక జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసులును

# ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 4:
నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా జిల్లా సాయుధ బలగాల డి.ఎస్.పి ఎం.శ్రీనివాసులు నంద్యాల జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సన్మానించడం జరిగింది.బదిలీ పై వెళు న్న ఏ ఆర్ డీఎస్పీ ఎం. శ్రీనివాసులు, మొదటగా 1996 బ్యాచ్ కు చెందిన ఆర్ఎస్ఐ గా ఉద్యోగ బాధ్యతలను హైదరాబాద్ సిటీ నందు స్వీకరించడం జరిగింది. 2006 సంవత్సరం లో ఆర్ ఐ గా ప్రమోషన్ పొంది, గ్రేహౌండ్స్, ఎస్పీఎఫ్, హోంగార్డు ఇంచార్జి, ట్రాఫిక్ ఆర్ ఐ గా విధులు నిర్వర్తించాడు. హైదరాబాద్ ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ ఇన్చార్జిగా పనిచేస్తూ ట్రాఫిక్ అవగాహనాలపై అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 2017 లో రాష్ట్రాల విభజనలో భాగంగా చిత్తూరు జిల్లా మదనపల్లి ట్రాఫిక్ రిజర్వు ఇన్స్పెక్టర్ గా నియమితులవడం జరిగింది. బస్టాండ్ దగ్గర ఉన్న చెరువుమీద ఎన్జీవోస్ రిటైర్డు, ప్రజల సహాయం తో ట్యాంకబండ్ రెడీ చేయించాడు. అది అందరికి రాకపోకలకు మార్గంగా ఉపయోగ పడింది. తర్వాత పీటీసీ ఆర్ ఐ గా, 2024 లో డీఎస్పీ గా ప్రమోషన్ పొంది నంద్యాల కు ఎలక్షన్ ముందు ఫిబ్రవరి నెలలో రావడం జరిగింది.జిల్లాలో 10 నెలలు సమర్థవంతంగా పనిచేసి ఉన్నత అధికారుల దగ్గర మంచి పేరు పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణం అని నంద్యాలకు వచ్చినప్పటి నుంచి డిఎస్పీ ఉన్నతాధికారులు చెప్పిన ప్రతి విషయాన్ని చాలా శ్రద్ధతో నిబద్ధతతో పనిచేస్తున్నారని దానికి ఉదాహరణగా ఎలక్షన్ విధులుసిఎం బందోబస్తు వ ,పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ ట్రైనింగ్ విషయంలో గానీ, కార్తిక మాసం బందోబస్తు విషయంలో శ్రీశైలంలో నిర్వహించిన ట్రాఫిక్ మరియు ఇతర విధులలో సమర్థవంతంగా పోలీస్ నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్నడూ ప్రవర్తించలేదని ఇటువంటి అధికారి మన వద్ద నుండి బదిలీపై వెళ్లడం కొంత బాధ కలిగిస్తున్నప్పటికీ తన యొక్క కుటుంబానికి దగ్గరగా వెళుతున్నందున సంతోషించ వలసిన విషయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఏన్. యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, రిజర్వు ఇన్స్పెక్టర్లు నాగభూషణం, మంజునాథ్, శ్రీనివాసులు మరియు ఏ ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్యాపీలి మండలంలో యురేనియం తవ్వకాలు ఆపాలి

**మామిళ్ళ పల్లి, రాంపల్లి, జక్కసాని కుంట గ్రామాలలో యురేనియం తవ్వకాలు ఆపకపోతే ప్రజా ఉద్యమం చేపడతాం.**

**-యురేనియం తవ్వకాలు ఆపి తీరుతాంప్రజా ఆరోగ్యము కాపాడుకుంటాం.**

**-జక్కసాని కుంట గ్రామ బహిరంగ సభలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన.**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ .**



ఆంధ్ర ప్రగతి ప్యాపిలి డిసెంబర్ 04:
ఈ బహిరంగ సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అధ్యక్షత వహించారు.ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు ,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నభిరసూల్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు యురేనియం తవ్వకాలను ఆపేంత వరకు ఉద్యమం చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమలో సిపిఐ నంద్యాల జిల్లా కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు,మామిళ్ళ పల్లి, రాంపురం, జక్కసాని కుంట ప్రజలు పాల్గొన్నారు.

## తిరుపతిలో డిసెంబర్ 11 న జరిగే రాష్ట్రస్థాయి కళా ప్రదర్శనకు వేలాదిగా తరలిరండి

### -శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి. పిలుపు.




ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 04:
జానపద కళా కారుల, భజన బృందాల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నాలుగో తేదీ బుధవారం మహానంది క్షేత్రంలో జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి. శ్రీశ్రీశ్రీ విజయ శంకర స్వామి కళాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ..మహానంది పుణ్యక్షేత్రం నందు నిత్యం 365 రోజులు భజనలు జరగాలని, అందుకు దేవస్థానం వారు భజన బృందాలకు ,కళాకారులకు అవకాశం కల్పించాలని, పెరిగిన విష సంస్కృతి వల్ల కనుమరుగవుతున్న ప్రాచీన కళ లు చెక్కభజన , కోలాటం, తాళంభజనలు , కూచిపూడి, భరతనాట్యం, హరికథ బుర్రకథలాంటి కళ రూపాలను ప్రోత్సహించి, కళాకారులను తయారు చేయుటకు నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రం కళాఅభివృద్ధి కేంద్రంగా మార్చాలని, అందుకు దేవస్థానం పరిపాలన విభాగం వారు, రాష్ట్ర ప్రభుత్వం వారు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నమయ్య కళాక్షేత్రం ద్వారా తిరుపతిలో నిత్యం శివనామ సంకీర్తనలు జరుపుతున్నామని, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రాచుర్యాన్ని నిత్యం ప్రబోధించిన శ్రీ అన్నమయ్య కళాకారుడి పేరున అన్నమయ్య కళాక్షేత్రాన్ని నిర్మించుటకు డిసెంబర్ 11వ తేదీ బుధవారం గీత జయంతి సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్ర పునరంకిత ఉత్సవాల్ని నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో వేలాదిమంది భజన బృందాల సభ్యులు వివిధ రకాల కళారూపాల సభ్యులు తో శోభాయాత్ర నిర్వహించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి పరిపాలన విభాగం అధికారికి, మరియు రాష్ట్ర ప్రభుత్వం నకు, దేవాదాయ శాఖ మంత్రి కి వినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అడుగంటి పోతున్న కళారూపాలను ప్రోత్సహించాలని అలాగే ప్రాచీన కళ లను నేటికీ నేర్పుతూ జీవనోపాధి పొందుతున్న గురువులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్రంలోని అన్ని భజన బృందాలకు, తిరుపతిలో భజనలు చేయటానికి అవకాశం వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి మన నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రాన్ని ప్రాచీన కళల అభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని, అందువల్ల మన జిల్లాలోని భజన బృందాలు, కళాకారులు వేలాదిగా డిసెంబర్ 11న జరుగు కళా ప్రదర్శనకు తిరుపతికి తరలి రావాలని విజయ శంకర స్వామీజీ గారు కోరారు. ఈ కార్యక్రమంలో భజన బృందాల సంఘం నంద్యాల జిల్లా నాయకులు నల్లగట్ల వెంకటేశ్వర్లు, శివరామిరెడ్డి, రంగస్వామి, భజన కృష్ణయ్య,, విజయ్ చంద్ర, మద్దిలేటి, పెద్ద సుబ్బరాయుడు,,ఏనుగుల కృష్ణయ్య, చాకలి వెంకటేశ్వర్లు, రామ లచ్చమ్మ, కుమారి, సుబ్బరాయుడు, రాజనగరం వెంకటసుబ్బయ్యతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో లూజు లైన్లను సరి చేస్తున్న విద్యుత్ శాఖ



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 04: బొల్లవరం గ్రామం లోని పంట పొలాల్లో క్రిందికి వేలాడుతున్న లూజు లైన్లను మండల విద్యుత్ శాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సరి చేసే కార్యక్రమం చేపట్టారు . విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఏఈ తెలిపారు. పంట పొలాలతో పాటు గ్రామాల్లో విద్యుత్తు లైన్లో క్రిందికి వేలాడుతూ ఉంటే రైతులు కానీ గ్రామస్తులు కానీ తమకు తెలియజేస్తే వెంటనే సరిచేసి అవసరమైతే స్తంభాలు ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎక్కువ ఎత్తులో తరలించే ముఖ్యంగా వరి కోత మిషన్లు, అరటికాయల వాహనాలు, పశుగ్రాసం తరలించే వాహన దార్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి విద్యుత్ వైర్లు మరియు స్తంభాల కు తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.